

'ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా మారుమూల పల్లెలకు వెళ్లాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 12+6 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 359

బుధవారం 20-3-2024

SIMULTANEOUSLY PRINTED AT RAJAMAHENDRAVARAM | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

MEN'S SMART OFFERS!



U.S. POLO ASSN. SINCE 1890
Shop ₹ 12999/-
Get ₹ 2000/- Off

KILLER
Shop ₹ 10999/-
Get ₹ 2000/- Off

parx
Buy 2 Get 2 FREE

spykar
Shop ₹ 6999/-
Get ₹ 1000/- off

BLUE JERSEY · COOL COLORS · TWILLS · OXEMBERG
Buy 2 GET @ 1599/-

TDU · LIVE IN Bottoms
Buy 2 Get 30%

WALKER · LIVE IN · WHITE HOUSE
Buy 3 GET 15% OFF

BRANDED SHIRTS
BUY 2 @ 999/-

BRANDED T- SHIRTS
BUY 4 @ 499/-

SARATHI (M) SHIRTS
BUY 4 @ 999/-

CORE CAMPUS FORMAL TROUSERS
BUY 3 @ 999/-

BRANDED T- SHIRTS
BUY 6 @ 999/-

PRONINE COTTON PANTS
BUY 1 499/- | BUY 2 799/- | BUY 3 1099/-

CUTE COTTOMS & SILVER STAG SHIRTS
BUY 3 @ 1099/-

BRANDED SHORTS
BUY 3 @ 499/-

BRANDED JEANS
BUY 3 @ 1199/-

EXCELLENCE BOXERS
BUY 4 @ 599/-

BUY 2 pcs
JEANS: 1099/- 1599/- 1399/- 1799/- 1499/-
CASUAL SHIRTS: 999/- 1099/- 1199/- 1299/-
COTTONS: 1499/-

KIDS' FABULOUS OFFERS!





ప్లాజోస్	3pcs @ 299/-
గర్ల్స్ షార్ట్స్	3pcs @ 399/-
కాటన్ ఫ్రాక్స్	3pcs @ 499/-
లెగ్గింగ్స్	5pcs @ 499/-
నైట్ వేర్	4pcs @ 999/-
గర్ల్స్ టి షర్ట్స్	5pcs @ 499/-
గర్ల్స్ స్కర్ట్స్	4pcs @ 499/-
కుర్తీస్	3pcs @ 699/-
కుర్తీస్	3pcs @ 799/-
క్యాప్రీ సెట్	4pcs @ 899/-

బాయ్స్ షార్ట్స్	5pcs @ 499/-
బాయ్స్ 3/4	3pcs @ 599/-
షర్ట్స్	3pcs @ 699/-
జీన్స్	3pcs @ 999/-
బాయ్స్ క్యాప్రీ సెట్	4pcs @ 899/-
బాయ్స్ నైట్ వేర్	4pcs @ 999/-

WOMEN'S ELEGANT OFFERS!



చున్నీస్	5pcs @ 199/-
వెస్ట్రన్ టాప్స్	3pcs @ 999/-
నైట్ బోటమ్స్	3pcs @ 299/-
పటియాల సెట్	2pcs @ 999/-
కుర్తీస్	6pcs @ 499/-
చుడీదార్స్	~~1399/-~~ 599/-
లెగ్గింగ్స్	6pcs @ 499/-
క్రాప్ టాప్స్	~~1499/-~~ 699/-
లేడీస్ టి షర్ట్స్	6pcs @ 499/-
లాంగ్ ఫ్రాక్	~~1999/-~~ 999/-
నైటీస్	5pcs @ 499/-
డ్రస్ మెటీరియల్స్	4pcs @ 999/-
లేడీస్ జీన్స్	4pcs @ 999/-
అలియా కట్	upto 30%
ప్లాజో సెట్	2pcs @ 799/-
షరార	upto 30%

*T&C Apply

మన పాయకరావుపేట (తుని) లో..

LUCKY® shopping mall

WOMEN • MEN • KIDS

ఈ ఆఫర్లు అనకాపల్లి, పెద్దాపురం బ్రాంచెస్ లో వర్తించును.

చిత్ర మందిర్ థియేటర్ ఎదురుగా,
మెయిన్ రోడ్,
పాయకరావు పేట (తుని).
ఫోన్: 08854-294766

సాక్షి
కాకినాడ

బుధవారం । 20 । మార్చి । 2024



వీరందరూ కీలకం..
సార్వత్రిక ఎన్నికల పనుల్లో అధికారులు బిజీగా మారారు. ఎన్నికల నిర్వహణలో జిల్లా ఎన్నికల అధికారి నుంచి బూత్ లెవెల్ అధికారి (బీఎల్ఓ) వరకూ అందరూ కీలకమే

IV లో



డెల్టాకు 8,970 క్యూసెక్కులు
ధవళేశ్వరం: గోదావరి డెల్టా కాలువలకు మంగళవారం 8,970 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. బ్యారేజీ వద్ద 9.50 అడుగుల వద్ద నీటిమట్టం కొనసాగుతోంది.



రంజాన్ వేళలు

	ఇఫ్తార్ బుధ (సా॥)	సెహరీ గురు (ఉ॥)
రాజమహేంద్రవరం	6.23	4.46
కాకినాడ	6.23	4.46
అమలాపురం	6.23	4.46

న్యూస్‌రీల్

ప్రశాంతంగా హిందీ పరీక్ష

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం హిందీ పరీక్ష నిర్వహించారు. పరీక్షకు 28,264మంది దరఖాస్తు చేసుకోగా 27,712మంది హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆరు కేంద్రాలు, అసిస్టెంట్ కమిషనర్ ఆరు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. అన్ని పరీక్ష కేంద్రాలలో పరీక్ష ప్రశాంతంగా జరిగిందని, ఏ విధమైన మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని డీఈఓ రమేష్ తెలిపారు.

అదనపు ఎస్పీకి ఉగాది పురస్కారం



ఏఎస్పీ భాస్కరరావు

కాకినాడ క్రైం: ఈ ఏడాది ఉగాది పురస్కారాలకు కాకినాడ జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం జేవీ భాస్కరరావు ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల అయింది. ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికైన భాస్కరావును ఎస్పీ సతీష్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఎస్పీ కార్యాలయం పరిపాలన అధికారి శివరామరాజు, మినిస్టీరియల్ సిబ్బంది వివిధ విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందితో పాటు పలువురు పోలీస్ అధికారులు ఈ సందర్భంగా భాస్కరరావును సత్కరించారు.

తెలుగు తమ్ముళ్లకు కోడ్ వర్తించదా?

పెద్దాపురం: ఎన్నికల నియమావళి సక్రమంగా అమలు చేయాల్సి ఉన్నా తెలుగు తమ్ముళ్లకు వర్తించదా అంటూ ఏటిపట్టు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. టీడీపీ స్టిక్కర్లు, పసుపు రంగు కమ్యూనిటీ హాళ్లు కనిపిస్తున్నా ఎవరికీ పట్టడం లేదు. మండలంలోని సిరివాడ, కాండ్రకోట, మర్లావ గ్రామాల్లో టీడీపీ అభ్యర్థి నిమ్మకాయల చిన రాజప్ప, ఎంపీ అభ్యర్థిగా చెప్పుకుంటున్న సానా సతీష్‌బాబుల వాల్ పోస్టర్లు ఎక్కడ పడితే అక్కడే దర్శనమిస్తున్నాయి. ప్రధానంగా సిరివాడ గ్రామ కమ్యూనిటీ హాల్‌కు టీడీపీ పసుపు రంగుతో ఉన్నా అక్కడే ఉన్న బ్రిడ్జి గోడకు, గ్రామంలోని ప్రధాన రహదారిలో గోడలపై స్టిక్కర్లను అలానే ఉంచడంతో టీడీపీ నాయకులకు కోడ్ వర్తించదా అంటూ ప్రకటనలు వినిపిస్తున్నాయి. పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంపై మండల స్థాయి ఎంసీసీ కన్వీనర్‌ను వివరణ కోరితే సత్వరమే తొలగించాలని ఆదేశాలిచ్చామని, సంబంధిత వ్యక్తులపై చర్యలు చేపడతామని తెలిపారు.

రూ.2 లక్షల వితరణ

గోకవరం: పాకిస్తాన్ నుంచి వచ్చిన హిందూ శరణార్థుల సహాయార్థం గోకవరానికి చెందిన విశ్వ హిందూ పరిషత్ ధర్మ పరిరక్షణ రామసేన వ్యవస్థాపక అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు రూ.2 లక్షల సహాయం అందజేశారు. పాకిస్తాన్ నుంచి ఢిల్లీకి హిందువులు వలసలు వచ్చారని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ఆయన ఆదివారం ఢిల్లీ వెళ్లి శరణార్థులను కలుసుకున్నారు. అనంతరం శరణార్థులకు మౌలిక వసతుల నిమిత్తం రూ.2 లక్షల సహాయం అందజేయడంతో పాటు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన గోకవరంలో మంగళవారం మీడియా సమావేశంలో ప్రాంతీయ భేదం లేకుండా హిందువులకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు తమ సమితి సిద్ధంగా ఉందన్నారు.

సూరీడు.. మార్చిపాస్ట్



- మార్చి మొదటి వారంలోనే సుర్రుమంటున్న సూర్యుడు
- క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- తగ్గిన చలి ప్రభావం

కాకినాడ సిటీ: వేసవికాలం రాకముందే భానుడు భగభగమంటున్నాడు. ఫిబ్రవరి మూడో వారం నుంచే ప్రతాపం చూపుతున్న సూరీడు మార్చి నెలలో మరింత ఉగ్రరూపం దాల్చుతున్నాడు. ఉదయం 10 గంటల నుంచే ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటోంది. దీనికితోడు రాత్రి పూట చలి తగ్గి ఉక్కపోత పెరిగింది. జిల్లాలో మార్చి ఒకటో తేదీ నుంచి ఒక్కసారిగా 37 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పెరిగాయి. దీంతో జనాలు బెంబేలెత్తిపోతున్నారు. మార్చి ఉష్ణోగ్రతలు పెరిగితే ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గతేడాది ఇదే సమయానికి 34.7 నుంచి 35.1 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు ఉండేవి. అలాంటిది ఈ ఏడాది ఇదే సమయానికి 37.1 నుంచి 37.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గతేడాది కంటే ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా కురవడం కూడా ఇందుకు ఒక కారణంగా తెలుస్తోంది. దీనికితోడు వాహనాల సంఖ్య పెరిగి వాయు కాలుష్యం ఎక్కువగా ఉండటం మరో కారణమని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

▸▸ జిల్లాలో గత వారం రోజుల నుంచి ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరుగుతూ వస్తున్నాయి. ఈ నెల ఒకటో తేదీ 34.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా 14వ తేదీ 37.4, 15వ తేదీ 36.8, 16వ తేదీ 37.4, 17వ తేదీ 37.6, 18వ తేదీ 36.8, 19వ తేదీ 34.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉష్ణోగ్రత క్రమేపీ పెరగడం, గాలిలో కూడా తేమశాతం తగ్గడంతో ఉక్కపోత పెరుగుతోంది. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా మంగళవారం ఉష్ణోగ్రత కొంత తగ్గింది. అయితే రెండు రోజుల తరువాత ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయనే వాతావరణ నిపుణుల సూచనలతో జనం బెంబేలెత్తుతున్నారు.

▸▸ ఈ ఏడాది చలి తీవ్రత కూడా అంతంత మాత్రంగానే ఉంది. మొదట్లో కొద్ది రోజులున్నా తర్వాత దాని ప్రభావం తగ్గింది.

విద్యార్థులకు ఇబ్బందులు

ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఈ నెల ఒకటో తేదీ నుంచి ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రారంభమై ముగిశాయి. ఈనెల 18వ తేదీనుంచి పదవ తరగతి, ఓపెన్ స్కూల్ పరీక్షలు కూడా ప్రారంభమయ్యాయి. 10వ తరగతి పరీక్షలు మొదలయ్యేది ఉదయమే. కాబట్టి ఎండ తీవ్రత కొద్దిగా తక్కువ ఉన్నా పరీక్ష ముగిసే సమయానికి మాత్రం అదరగొడుతోంది. ఓపెన్ స్కూల్ విద్యార్థులకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉందంటున్నారు. పిల్లలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

టోపీలకు పెరిగిన గిరాకీ

జిల్లాలో ఎండల తీవ్రత పెరగడంతో ఎండ నుంచి తప్పించుకునేందుకు టోపీలను, చిన్నపాటి గొడుగులను కొనుగోలు చేస్తున్నారు. ఇన్ని రోజులు ఎక్కడో దాచిన వీటిని బయటకు తీస్తున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లోను, కాకినాడలోని పలు కూడళ్లలో టోపీలకు సంబంధించిన తోపుడు బండ్లు వెలిశాయి. దీంతో టోపీల వ్యాపారం ఊపందుకుంది.

మొదలైన కూలర్ల వాడకం

జిల్లాలో ఎండల తీవ్రత పెరగడంతో ఇక కూలర్లు, ఏసీలకు పని మొదలైయిందనే చెప్పాలి. చాలామంది తమ ఇళ్లలో ఉన్న ఏసీలను సర్వీసింగ్ చేయిస్తున్నారు. వీటితోపాటు ఎత్తయిన భవనాల్లో ఉండేవాళ్లు కూల్ పెయింట్లను వేయించేందుకు సిద్ధం అవుతున్నారు.

జాగ్రత్తలు పాటించాలి



జిల్లాలో ఎండ తీవ్రత క్రమేపీ పెరుగుతోంది. కావున విద్యార్థులు, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎండల్లో ఎక్కువగా తిరగాల్సిన వాళ్లు తలపై టోపీలను ధరించాలి. మంచినీటిని క్రమం తప్పకుండా తీసుకోవాలి. అలాగే పండ్ల రసాలు, జావ, నీటి శాతం ఎక్కువగా ఉన్న పండ్లను తీసుకోవడం మంచిది.

– శ్రీనివాస నాయక్, కరప మండల వైద్యాధికారి



ఎండ తీవ్రతతో ఉదయం 12 గంటలకే కాకినాడ జగన్నాథపురంలో నిర్మానుష్యంగా మారిన రోడ్డు

కచ్చితంగా ఎన్నికల నియమావళి

కలెక్టర్ కృతికా శుక్లా



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

కాకినాడ సిటీ: జిల్లాలో కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కచ్చితంగా అమలు చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (సీఈవో) ముఖేష్‌కుమార్ మీనా విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి మంగళవారం సాయంత్రం కలెక్టర్, జేసీలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పాల్గొని మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో లోక్‌సభ, శాసనసభ–2024 సాధారణ ఎన్నికల సన్నద్ధత, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఈవీఎంలు ర్యాండమ్ మెషీన్, సీ విజిల్ రిపోర్టు, సీజర్ మ్యానేజ్‌మెంట్, చెక్ పోస్టు వద్ద తనిఖీ వంటి తదితర అంశాలపై సీఈవో ముఖేష్ కుమార్‌మీనా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల ప్రవర్తన నియమావళికి తీసుకున్న చర్యలపై కలెక్టర్ కృతికా శుక్లా ఎన్నికల సీఈవోకు వివరించారు. జిల్లాలో కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు పర్యవేక్షణ చేస్తున్నాయన్నారు. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న రాజకీయ ప్రతినిధుల చిత్రపటాలు తొలగించామన్నారు. అదే విధంగా ప్రధాన రహదారుల వెంబడి ఉన్న వివిధ రాజకీయ పార్టీల ప్రచారం నిమిత్తం ఏర్పాటు చేసిన హోర్డింగులు, ఫ్లెక్సీలు తొలగించామన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి తిప్పేనాయక్, ఎన్నికల టీడీ ఎం.జగన్నాథం పాల్గొన్నారు.

గంగనాపల్లికి జాతీయ స్థాయిలో గుర్తింపు

ఆరోగ్య పరిరక్షణ నాణ్యతా ప్రమాణాలలో సర్టిఫికెట్

కాకినాడ రూరల్: గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ నిర్వహించిన ఆరోగ్య పరిరక్షణ నాణ్యతా ప్రమాణాలలో రాష్ట్రంలో కాకినాడ జిల్లాలోని కాకినా రూరల్ మండలం గంగనాపల్లి గ్రామం రెండవ స్థానంలో నిలిచింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ ఆరాధన పట్నాయక్ వివరాలను వెల్లడించి రాష్ట్రంలోని 11 గ్రామాలలోని హెచ్‌డబ్ల్యూసీలకు అభినందనలు తెలియజేశారు. పబ్లిక్ హెల్త్ ఫెసిలిటీస్‌కు సంబంధించి రాష్ట్రంలో ఏడు సర్వీసు ప్యాకేజ్‌ను ప్రామాణికంగా తీసుకుని సర్వే నిర్వహించారు. గంగనాపల్లి సచివాలయం - 1 వద్ద గల హెల్త్ సెంటర్‌లో ఫిబ్రవరి 26న కేంద్ర బృందం సభ్యుల వివరాలు సేకరించారు. ఏడు అంశాలలో సమగ్ర మాతృ ఆరోగ్య సంరక్షణ, సమగ్ర నవజాత, శిశు ఆరోగ్య సంరక్షణ సేవలు, పిల్లలు, కౌమర దశ బాల బాలికల ఆరోగ్య సంరక్షణ సేవలు, సమగ్ర గర్భ నిరోధన, కుటుంబ నియంత్రణ సేవలు, పునరుత్పత్తి, ఆరోగ్య సేవలు, అంటు వ్యాధుల నియంత్రణ, నివారణ, ఆరోగ్య సేవలు, అసంక్రమిత వ్యాధులు - ఆరోగ్య పరీక్షలు, సమగ్ర ఆరోగ్య సేవలు ఉన్నాయి. వీటిని పరిశీలించిన కేంద్ర బృందం సభ్యులు 90.08 శాతంతో నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్(ఎన్‌క్యూఏఎస్) సర్టిఫికెషన్‌ను ఇచ్చారు. జిల్లాలో గంగనాపల్లితో పాటు సామర్లకోట మండలం మాధవపట్నం గ్రామానికి 87.55 శాతంతో క్వాలిటీ సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ సందర్భంగా గంగనాపల్లి సర్పంచ్ గీసాల మహాలక్ష్మి మాట్లాడుతూ తమ గ్రామంలో ప్రజలకు మెరుగ్గా ఆరోగ్య సేవలు అందుతున్నాయని, ఇందుకు కేంద్రం నుంచి గుర్తింపు రావడం గర్వంగా ఉందన్నారు. తూరంగి పీహెచ్‌సీ వైద్యురాలు వసుంధరాదేవి మాట్లాడుతూ గంగనాపల్లి గ్రామంలోని హెచ్‌డబ్ల్యూసీలో ఏడు రకాల సేవా ప్యాకేజీలను ప్రమాణంగా తీసుకుని సేవలకు సంతృప్తి చెందడంతో కేంద్ర బృందం గుర్తింపు సర్టిఫికెట్‌ను జారీ చేసిందన్నారు. తమ గ్రామానికి ఆరోగ్య పరిరక్షణలో గుర్తింపు రావడం పట్ల సంతోషంగా ఉందని ఆ గ్రామ నాయకులు గీసాల శ్రీనివాసరావు పేర్కొన్నారు.

జగన్ సీఎం అయితేనే సంక్షేమం



అన్నవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న పార్టీ అభిమానులు, కార్యకర్తలు



శంఖాలు ఊది ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు సునీల్, వరుపుల

- కాకినాడ ఎంపీ అభ్యర్థి సునీల్
- శంఖాలు పూరించి ప్రచారం ప్రారంభించిన సునీల్, వరుపుల

అన్నవరం: రాష్ట్రంలో గత 58 నెలల్లో అమలు చేసిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్ అధికారంలోకి వచ్చేలా ప్రజలు తీర్పు ఇవ్వాలని ఆ పార్టీ కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ కోరారు. మంగళవారం సాయంత్రం అన్నవరంలో గ్రామ సర్పంచ్ శెట్టిబత్తుల కుమార రాజా అధ్యక్షతన జరిగిన పార్టీ కార్యకర్తలు, అభిమానుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సునీల్ ప్రసంగిస్తూ దేశంలో మరే రాష్ట్రంలోను జరగని అభివృద్ధి ఈ రాష్ట్రంలో జరిగిందంటే అందుకు ప్రధాన కారకుడు ముఖ్యమంత్రి జగన్ అని తెలిపారు. పేద, మధ్య తరగతి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అక్క చెల్లెమ్మలు, తాత, అవ్వలకు, విద్యార్థులకు, రైతులకు, చేతివృత్తుల వారికి సంక్షేమ ఫలాలు అందించారన్నారు కాకినాడ ఎంపీ స్థానానికి తాను గతంలో మూడుసార్లు పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయానని ఈసారి ప్రజలు తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. తాను ఎన్నికైతే కాకినాడ లోక్‌సభ నియోజకవర్గంలోని 400 గ్రామాలను దత్తత తీసుకుని రూ.400 కోట్లతో అభివృద్ధి చేస్తానని తెలిపారు.

కాకినాడలో రూ.100 కోట్ల వ్యయంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ డిగ్రీలవారికి శిక్షణ ఇచ్చి, ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తానన్నారు. ప్రత్తిపాడు అసెంబ్లీ అభ్యర్థి వరుపుల సుబ్బారావు ప్రసంగిస్తూ తనకు అసెంబ్లీకి పోటీ చేసే అవకాశం ఇచ్చిన జగన్‌కు సదా రుణపడి ఉంటానని అన్నారు. 2004లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, 2014లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దయవల్ల తాను ఎమ్మెల్యే అయ్యానని అన్నారు. ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో ముఖ్యమంతి జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసిన అభివృద్ధిని గణాంకాలతో వివరించారు. ఈ పథకాలన్నింటినీ ప్రజలకు వివరించాలని ఆయన పార్టీ కార్యకర్తలు, అభిమానులను కోరారు. ఎంపీ అభ్యర్థి సునీల్, ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు శంఖాలు ఊది ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ కుమార్ రాజా ఆధ్వర్యంలో వారికి, అనంత ఉదయ్ భాస్కర్‌కు గజమాలలతో ఘన సన్మానం చేశారు. అంతకు ముందు గ్రామ శివార్లలోని ఆర్చి నుంచి భారీ బైక్, ఆటో ర్యాలీతో వీరికి కార్యకర్తలు అభిమానులు స్వాగతం పలికారు. శంఖవరం ఎంపీపీ పర్వత రాజబాబు, నెల్లిపూడి సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు దడాల సతీష్, అన్నవరం వైస్ సర్పంచ్ వెంకన్నబాబు, పార్టీ నాయకులు వీర్ల సూరిబాబు, కొండపల్లి అప్పారావు, బలువు రాంబాబు, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మెట్టలో వరి కోతలు మొదలు

- దిగుబడి ఎకరాకు 50 బస్తాల పైనే
- జిల్లాలో 4.26 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా
- యంత్రాలతో ముమ్మరంగా జరుగుతున్న ఖైనం
- బస్తా ధర రూ. 1,750



యంత్రాలతో సాగుతున్న వరి పంట కోతలు

రాజానగరం: ఆరుగాలం శ్రమించి పండించే పంటలకు మార్కెట్‌లో సరైన ధర పలికితే రైతన్నల ఆనందానికి అవధులు ఉండవు. సాగులో పడిన కష్టాన్నంతా మరచిపోతారు. ప్రస్తుతం జిల్లాలోని మెట్ట రైతాంగం ఇదే ఆనందంతో ఉంది. జిల్లాలోని మెట్ట ప్రాంతంలోని కొన్ని గ్రామాలలో రబీ వరి పంట కోతలు ప్రారంభమై, ఆశించిన దిగుబడులు వస్తున్నాయి.

నాలుగు రోజులుగా జోరుగా..

సాగు నీటి సదుపాయాలు సమృద్ధిగా లేని మెట్ట ప్రాంతంలో రైతులు భూగర్భ జలాలనే నమ్ముకుని వ్యవసాయం చేస్తుంటారు. అయినాగాని సమయానుకూలంగా సాగు చేస్తూ, జిల్లాలో అందరికంటే ముందుగానే నాట్లు వేయడంతో కోతలు కూడా ముందుగానే వస్తుంటాయి. ప్రస్తుత రబీ సీజన్‌లో సాగు చేసిన వరి పంట జిల్లాలో వెన్నులేస్తూ, గింజలు పాలుపోసుకుంటున్న తరుణంలో మెట్ట ప్రాంతంలో మాత్రం ఏకంగా వరి పంట కోతలే ప్రారంభమయ్యాయి. చాగల్నాడు ప్రాంతంగా పిలిచే రాజానగరం మండలంలోని నరేంద్రపురం, తూర్పుగానుగూడెం, కలవచర్ల, రాజానగరం, వెలుగుబంద, గండేపల్లి మండలం మురారి, గండేపల్లి, వడిశలేరు ప్రాంతాలలో యంత్రాల సాయంతో వరి పంట కోతలు నాలుగు రోజులుగా ముమ్మరంగా జరుగుతున్నాయి.

90 రోజుల్లోనే కోతకు వచ్చే ఆర్ఎస్ఆర్ వరి వంగడం

జిల్లాలోని 19 మండలాల్లో 59,348 హెక్టార్లలో రబీ సీజన్‌లో వరి పంట సాగు జరిగింది. దీనిలో మెట్ట ప్రాంతంలో 15,685 హెక్టార్లు వరకు ఉండగా, ఎక్కువ శాతం మంది రైతులు ఆర్ఎస్ఆర్–15048 వరి వంగడాన్ని సాగు చేశారు. సన్న రకానికి చెందిన ఈ వంగడం 90 రోజుల వ్యవధిలోనే కోత వచ్చేస్తుంటడంతో ఈ ప్రాంతంలో అందరికంటే ముందుగా వరి పంట కోతలు ప్రారంభమయ్యాయి. పెద్దగా తెగుళ్ల బెడద లేకపోవడంతో ఎకరాకు 50 బస్తాలు పైబడి దిగుబడులు వస్తాయి. 75 కిలోల బస్తా రూ. 1,750లు పలుకుతున్న నేపథ్యంలో అన్నదాతలు వరి పంట కోతలను ముమ్మరం చేశారు. కోతలు ప్రారంభించిన నాలుగు రోజుల క్రితం బస్తా ధాన్యం ధర రూ.1,850 పలికింది. పంట కోతలు ముమ్మరంగా జరుగుతున్న ప్రస్తుత పరిస్థితులలో ఆ ధర రూ.1,750గా ఉంది. ఇది మరో రూ.వంద తగ్గవచ్చనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో వరి పంట కోతల వేగం పెరిగింది. బయట వ్యాపారులు పొలాలల్లోకి వచ్చి, యంత్రం నుంచి కోసిన పచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. దీంతో కోతలు చేపట్టిన వెంటనే ధాన్యం విక్రయాలు కూడా జరిగిపోతుండటంతో కర్షకుల మోములు చిద్విలాసంతో కళకళలాడుతున్నాయి.

50 బస్తాల దిగుబడి వస్తుంది



ప్రస్తుతం జరుగుతున్న వరి కోతలలో ఎకరాకు 50 బస్తాలకు పైగానే దిగుబడులు వస్తున్నాయి. మార్కెట్ ధర కూడా బస్తా రూ.1,750 పలుకుతోంది. సన్న రకాలలో ఒకటైన ఆర్ఎస్ఆర్ - 15048 వంగడాన్నే ఈ ప్రాంతంలో ఎక్కువగా సాగు చేశారు. ప్రస్తుతం అవే కోతకు వస్తున్నాయి. అయితే గత రబీ కంటే ధాన్యం ధర పెరగకపోయినా ఖర్చులు మాత్రం పెరిగాయి. గత రబీలో ఎకరాకు రూ.38 వేల వరకు ఖర్చు అయితే ఈసారి రూ.42 వేలకు పైగానే ఖర్చు అయింది. యంత్రాలతో కోతలు కోసినందుకుగాను గంటకు రూ.2,500 చెల్లించవలసి వస్తోంది. ఆహారానికి సన్న రకాలు మంచివే అయినాగాని నిల్వ చేసుకోవడానికి వీలులేకుండా ఉంది. కోతలు కోసిన తరువాత ధాన్యాన్ని ఆరబెట్టాలి. అందుకు అనువుగా కళ్లాలు ఉండాలి. మార్కెట్ యార్డులు అటువంటి సదుపాయాలు కల్పిస్తే బాగుంటుంది.

– పాలచర్ల వెంకటరమణ, రైతు, మురారి

ఖైదీల కుటుంబ సభ్యులతో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి ప్రత్యూషకుమారి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్న ఖైదీల కుటుంబ సభ్యులతో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ న్యాయవాది, డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.ప్రత్యూషకుమారి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆస్తి వివాదాలు, కుటుంబ సభ్యుల మధ్య సమస్యలు, ఇతర న్యాయ సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి వాటిని పరిష్కరించుకోవాలన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందక పోయినా ఈ సంస్థ సహకారంతో సమస్యలు పరిష్కరించుకోగలరన్నారు. ఆర్థిక సమస్యల కారణంగా పిల్లల విద్యాభ్యాసం ఆగిపోవడం, సమాజంలో ఖైదీల కుటుంబ సభ్యుల పట్ల వారి పిల్లల పట్ల వివక్ష చూపడం వంటి ఇబ్బందులు ఎవరికైనా ఎదురైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఖైదీలకు అందిస్తున్న ఉచిత న్యాయ సేవలపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం ఓఎన్‌జీసీ గోదావరి గోల్ఫ్ క్లబ్‌లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రత్యూషకుమారి మాట్లాడుతూ మహిళలపై జరు అన్యాయాలను ధైర్యంగా ఎదుర్కొని వారి హక్కులను పరిరక్షించుకోగల సామర్థ్యం పెంచుకోవాలన్నారు. ఇబ్బందులకు భయపడి తొందరపాటు నిర్ణయాలు తీసుకోరాదన్నారు.

ఆర్ట్స్ కళాశాలకు రూ.50 లక్షల సహాయం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం సిటీ): స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలకు హన్నా సొల్యూషన్స్ ఇంక్యుబేషన్ హబ్ ఏర్పాటుకు రూ.50 లక్షల ఆర్థిక సాయాన్ని ఆ సంస్థ చైర్మన్ రాంప్రసాద్ మంగళవారం అందజేశారు. కళాశాలలో నాలుగు వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక భవనాన్ని నిర్మించి, నైపుణ్య సామర్థ్య శిక్షణకు కార్యక్రమాలు దీని ద్వారా నిర్వహించనున్నారు. విద్యార్థులకు సేఫ్టీ నాప్కిన్స్, జ్యూట్ బ్యాగ్‌ల తయారీ, ఐటీ ఉద్యోగాలను పొందేవిధంగా శిక్షణ, ఉద్యానవన పంటలు, వ్యవసాయం, ఆరోగ్యం, పర్యాటక రంగంపై శిక్షణ ఇస్తామని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామచంద్రరావు తెలిపారు. దీనిద్వారా ప్రతి సంవత్సరం రెండు వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తారన్నారు. ఈ శిక్షణను కాన్ఫెడరేషన్ ఆఫ్ విమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ఇస్తామన్నారు. దీనికి సీఓడబ్ల్యూఈ జాతీయ అధ్యక్షురాలు లలిత, రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీదేవి, స్థానిక అధ్యక్షురాలు రాధిక సభ్యుల సమక్షంలో ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. దాతల వల్ల ప్రభుత్వ కళాశాలలు మరింత ప్రగతి పథం వైపు నడుస్తాయన్నారు. ఈ సందర్భంగా ఆర్టిఫిషియల్ జ్యూయలరీ తయారీలో నైపుణ్యం సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించారు.

క్లుప్తంగా

బాలికపై ఆటోడ్రైవర్ లైంగిక దాడి

గండేపల్లి: బాలికపై ఓ ఆటోడ్రైవర్ లైంగిక దాడికి పాల్పడిన సంఘటన ఇది. ఆలస్యంగా వెలుగుచూసిన ఈ ఘటనపై గండేపల్లి పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఎస్సై ఎన్.రామకృష్ణ వివరాల మేరకు, గండేపల్లి గ్రామంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఐదేళ్ల బాలిక చదువుతోంది. అదే పాఠశాలకు ఆటోపై బాలికతో పాటు మరికొందరు వెళ్లి వస్తుంటారు. ఇలాఉండగా శనివారం పాఠశాల నుంచి ఇంటికి వచ్చే సమయంలో, దారిమధ్యలో బాలిక ఒంటరిగా ఉండగా.. ఆటోడ్రైవర్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఇంటికి చేరుకున్న బాలిక ద్వారా విషయం తెలుసుకున్న ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు బాలికను వైద్య పరీక్షల కోసం జగ్గంపేట ప్రభుత్వాస్పత్రికి పంపించారు. పోక్సో యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేసినట్టు ఎస్సై రామకృష్ణ తెలిపారు. దిశా డీఎస్పీ ఆర్.రామచంద్రరావు దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

విద్యార్థిని అదృశ్యం

సీతానగరం: బొబ్బిల్లంకకు చెందిన ఇంటర్ విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఎస్సై టి.రామకృష్ణ మంగళవారం తెలిపారు. రాజమహేంద్రవరంలోని ఒక కళాశాలలో ఇంటర్మీడియెట్ ఒకేషనల్ కోర్సు ద్వితీయ సంవత్సరం చదువుతున్న బాలిక సోమవారం ఉదయం పరీక్ష రాయడానికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రబీ సాగునీటికి ఇబ్బందులు లేవు


సతీష్ కుమార్, సీఈ

ధవళేశ్వరం: రబీ పంటకు నీటి విడుదలలో ఎటువంటి ఇబ్బందులు లేవని గోదావరి డెల్టా సిస్టం సీఈ ఆర్.సతీష్ కుమార్ తెలిపారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో పూర్తి స్థాయిలో సాగునీటిని విడుదల చేస్తున్నామన్నారు. గోదావరిలో నీటి లభ్యత ప్రస్తుతం సమృద్ధిగా ఉందన్నారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో సాగు, తాగునీటికి ఇబ్బందులు ఉంటే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ 94907 41146 నంబర్‌కు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఇరిగేషన్ ఏలూరు సర్కిల్ ఎస్ఈ 96525 36333 నంబర్‌కు తెలియజేయాలన్నారు.

ఎన్నికల సమరం.. వీరందరూ కీలకం

- ప్రత్యేకంగా అధికారుల నియామకం
- ఒక్కొక్కరికీ ఒక్కో బాధ్యత



రాజమహేంద్రవరం రూరల్: సార్వత్రిక ఎన్నికల వేడి మొదలైంది. ఇప్పటికే అధికారులు ఎన్నికల పనుల్లో బిజీగా మారారు. ఎన్నికల నిర్వహణలో జిల్లా ఎన్నికల అధికారి నుంచి బూత్ లెవెల్ అధికారి (బీఎల్ఓ) వరకూ అందరూ కీలకమే. నామినేషన్ల స్వీకరణ నుంచి ఫలితాలు వెల్లడించే వరకూ ప్రతి విషయంలో అధికారుల పాత్ర ఉంటుంది. ఎన్నికల నిర్వహణకు ఎంతమంది అధికారులు ఉంటారు, వారి బాధ్యతలు ఏమిటో తెలుసుకుందాం.

ప్రధాన ఎన్నికల అధికారి

రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ, పర్యవేక్షణకు కేంద్ర ఎన్నికల సంఘం సంబంధిత రాష్ట్రాన్ని సంప్రదించి అధికారిని నియమిస్తుంది. రాష్ట్రంలో ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అవసరమైన నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రధాన ఎన్నికల అధికారికి ఉంటుంది.

జిల్లా ఎన్నికల అధికారి

ఏ జిల్లా కలెక్టర్ అక్కడ జిల్లా ఎన్నికల అధికారిగా ఉంటారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తూ, ఎన్నికలు ప్రశాంతంగా జరిపించడంలో కీలక పాత్ర పోషిస్తారు.

రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ)

శాసనసభ ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రతి నియోజకవర్గానికీ ఒక రిటర్నింగ్ **అధికారి నియమిస్తుంది. వీరు నియోజకవర్గంలో నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, తుది జాబితా తయారు చేస్తారు. పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహించే సిబ్బంది నియామ**కాలు, వారికి శిక్షణ, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వంటి విధులను ఆర్ఓ నిర్వహిస్తారు.

ఏఆర్ఓ

నియోజకవర్గస్థాయిలో ఆర్ఓకు సహాయకారిగా డిప్యూటీ కలెక్టర్, మండల తహసీల్దార్లు ఏఆర్‌వోలుగా వ్యవహరిస్తారు. ఆర్ఓ చేపట్టే బాధ్యతలను వీరు పంచుకుంటారు. ఆర్ఓకు అన్ని విధాలా సహాయం చేస్తూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి తోడ్పడతారు.

ప్రిసైడింగ్ అధికారి

ప్రతి పోలింగ్ బూత్‌కు ఒక ప్రిసైడింగ్ అధికారి ఉంటారు. ఆయన పోలింగ్‌కు అవసరమైన ఈవీఎంలు, వీవీప్యాట్‌లను బూత్‌కు తీసుకువస్తారు. పోలింగ్ అనంతరం సీల్ వేసి స్ట్రాంగ్‌రూంకు తరలిస్తారు. ఇతడికి మరో అధికారి ఏపీఓ ఉంటారు. పోలింగ్ కేంద్రాల్లో జరిగే అన్ని కార్యకలాపాలు ఈయన పర్యవేక్షణలోనే జరుగుతాయి.

సెక్టోరల్ అధికారి

ఎనిమిది నుంచి పది పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించేందుకు ఒక సెక్టోరల్ అధికారి ఉంటారు. మండలంలో వివిధ శాఖల్లో పనిచేసే గెజిటెడ్ అధికారులు ఈ బాధ్యతలు చూసుకుంటారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు విజయవంతంగా నిర్వహించేందుకు, అవసరమైన చోట 144 సెక్షన్ విధించే అధికారం సెక్టోరల్ అధికారికి ఉంటుంది. **సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ బూత్‌ల గురించి, అక్కడ బందోబస్తుకు సిఫారసు చేయడం వంటి విధులు నిర్వహిస్తారు.**

ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు

నియోజకవర్గంలో మండలానికి మూడు చొప్పున ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఉంటాయి. ఆయా మండలాల్లో మద్యం, డబ్బు, ఓటర్లను ప్రలోభపరిచేందుకు తరలించే సామగ్రి అక్రమ రవాణా జరగకుండా వీరు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తారు.

మైక్రో అబ్జర్వర్లు

ఎన్నికలు జరిగే తీరుపై నివేదిక రూపొందించి జిల్లా, రాష్ట్ర ఎన్నికల అధికారులకు పంపించడంలో మైక్రో అబ్జర్వర్లు కీలకంగా వ్యవహరిస్తారు.

బీఎల్ఓలు

కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారికి దరఖాస్తులను అందజేయడం, ఓటర్లను తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడడం బీఎల్ఓల బాధ్యత. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల గురించి ఉన్నతాధికారులకు తెలియజేయడం, ఓటరు జాబితా ప్రదర్శన, పోలింగ్ కేంద్రాల మార్పు తదితర సేవలను అందిస్తారు.

ఓటు నమోదు అధికారి

ఓటర్ల జాబితాను తయారు చేయడం ఈ అధికారి బాధ్యత. ఓటు నమోదు చేసుకొనేవారు, జాబితాలో పేర్లు తప్పుగా ఉన్నవారు ఈ అధికారిని సంప్రదిస్తే తగిన చర్యలు తీసుకుంటారు. వీరి పర్యవేక్షణలో కొందరు సిబ్బంది పనిచేస్తారు.

విద్యుత్ నిఘా శాఖ దాడులు

రాజమహేంద్రవరం సిటీ: విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ యాంటీపవర్ థెఫ్ట్ స్క్వాడ్ ఇన్‌స్పెక్టర్ ఎ.నాగమోహన్‌రెడ్డి హెచ్చరించారు. గొల్లపాలెం మండలం ఆర్యావటం గ్రామంలో ఆక్వా చెరువులను మంగళవారం తనిఖీ చేశారు. అక్కడ మీటరు బైపాస్ చేసి విద్యుత్ చౌర్యం చేస్తున్నట్లు గుర్తించారు. సదరు ఆక్వా చెరువుల యజమానికి రూ.1,07,255 అపరాధ రుసుంతో పాటు రూ.20 వేలు జరిమానా విధించారు.

స్కూల్ బస్సు ఢీకొని బాలిక మృతి


ప్రమాదానికి కారణమైన బస్సు, డ్రైవర్

రాజానగరం: మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపిన ఓ ప్రైవేటు స్కూలు బస్సు డ్రైవర్ నాలుగేళ్ల చిన్నారిని బలిగొన్నాడు. స్థానికుల వివరాల ప్రకారం.. పాలచర్ల గ్రామానికి చెందిన సురేష్, సుబ్బలక్ష్మి వ్యవసాయ కూలీలు. వీరికి ఇద్దరు అమ్మాయిలు సంతానం. పెద్దమ్మాయి శ్రీవల్లి (4) అదే గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి వెళుతోంది. శ్రీవల్లి మంగళవారం మధ్యాహ్నం మరో ముగ్గురు చిన్నారులతో కలిసి ఆయా సాయంతో టాయిలెట్ కోసం అంగన్‌వాడీ కేంద్రం నుంచి బయటకు వచ్చింది. తనతో వచ్చిన ముగ్గురు చిన్నారులు పరుగున రోడ్డు దాటడంతో వెనుక ఆయాతో వస్తున్న శ్రీవల్లి కూడా రోడ్డు దాటేందుకు పరుగు తీసింది. అదే సమయంలో అటుగా వేగంగా వచ్చిన యంగ్ చాంప్ స్కూల్ బస్సు ఆ చిన్నారి చెంపను రాసుకుంటూ దూసుకుపోయింది. తీవ్ర గాయమై రక్తం కారుతున్న ఆ చిన్నారిని చూసి ఆయా స్పృహ తప్పి పడిపోయింది. ఆ చిన్నారిని వెంటనే చికిత్స కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. డ్రైవర్ మద్యం మత్తులో బస్సును వేగంగా నడపడం వలనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

డివైడర్‌ను ఢీకొని యువకుడి మృతి

- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు
- నల్లజర్లలో ఘటన


సుకేష్ (ఫైల్)


సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

నల్లజర్ల: జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం డివైడర్‌ను బైక్ ఢీకొన్న సంఘటనలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రగాయాల పాలయ్యారు. వివరాల్లోకి వెళితే.. కృష్ణాజిల్లా కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామానికి చెందిన మారంపల్లి సుకేష్, కటిక సువర్ణరాజు, ఈశ్వర్ స్నేహితులు. ఈ ముగ్గురూ ఎలక్ట్రికల్ వైరింగ్ పనులు చేస్తూ, ఖాళీ సమయాలలో కేటరింగ్‌కు వెళుతుంటారు. వీరిలో సువర్ణరాజు తమ్ముడు సురేష్ రాజమహేంద్రవరంలో ఉంటున్నాడు. ఇక్కడ ఎలక్ట్రికల్ పనులు బాగున్నాయని చెప్పడంతో ఆ ముగ్గురూ స్నేహితులు రాజమహేంద్రవరం బైక్‌పై బయలుదేరారు. మంగళవారం ఉదయం నల్లజర్లలో ఫ్లైఓవర్‌పై అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టారు. ఈ ఘటనలో బైక్ నడుపుతున్న సుకేష్ (18) అక్కడికక్కడే మృతి చెందాడు. సువర్ణరాజు, ఈశ్వర్ తీవ్ర గాయాలతో తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఈశ్వర్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ఏఎస్సై శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భార్య, అత్తామామలపై అల్లుడి దాడి



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ధనమ్మ, లక్ష్మీనారాయణమ్మ

రాయవరం: మండలంలోని లొల్ల గ్రామంలో భార్య, అత్తామామలపై అల్లుడు దాడి చేశాడు. వివరాల్లోకి వెళితే.. లొల్ల గ్రామానికి చెందిన రవ్వా వెంకన్న, లక్ష్మీనారాయణమ్మల కుమార్తె ధనమ్మను వెదురుపాకకు చెందిన మేడపాటి చంద్రశేఖర్‌కు ఇచ్చి 2016 నవంబర్‌లో వివాహం చేశారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. డ్రైవర్‌గా పనిచేసే చంద్రశేఖర్ రెండేళ్లుగా ఇంటి వద్దనే ఖాళీగా ఉంటున్నారు. పైగా భార్య ధనమ్మను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడు. అతడి వేధింపులను భరించలేని ధనమ్మ పుట్టింటికి వచ్చేసింది. ఈ నేపథ్యంలో ఈ నెల ఆరో తేదీన చంద్రశేఖర్ లొల్లలోని అత్తగారింటికి వచ్చి, తన భార్యను ఇంటికి ఎందుకు పంపించడం లేదంటూ అత్త లక్ష్మీనారాయణమ్మపై ఇనుప రాడ్డుతో దాడి చేశాడు. అడ్డు వచ్చిన భార్య ధనమ్మ, మావయ్య వెంకన్నలపై కూడా దాడి చేశారు. ఈ ఘటనలో ముగ్గురూ తీవ్రంగా గాయపడ్డారు. ధనమ్మ, ఆమె తల్లి లక్ష్మీనారాయణమ్మ రామచంద్రపురం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా.. అల్లుడు చంద్రశేఖర్ తమకు ఫోన్ చేసి భయపెడుతున్నాడని, అతడి నుంచి తమకు ప్రాణహాని ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎస్సై జి.నరేష్‌ను వివరణ కోరగా.. ఆస్పత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌కు ఏడేళ్ల జైలు

- ప్రేమ పేరుతో యువతికి ద్రోహం
- తీర్పు వెల్లడించిన న్యాయమూర్తి

అమలాపురం టౌన్: ప్రేమ పేరుతో ఓ యువతికి దగ్గరై, అనంతరం ప్రభుత్వ ఉద్యోగం రాగానే వేరే పెళ్లికి సిద్ధపడిన సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌కు ఏడేళ్ల జైలు, రూ.5 వేలు జరిమానా విధిస్తూ రాజమహేంద్రవరం ఎనిమిదో ఏడీజే కోర్టు (క్రైమ్ వుమెన్ ఎగైనెస్ట్) న్యాయమూర్తి వై.బెన్నయ్యనాయుడు మంగళవారం తీర్పు చెప్పారు. అమలాపురం పట్టణ సీఐ కె.క్రిస్టోఫర్ తెలిపిన వివరాల ప్రకారం.. అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామానికి చెందిన యువతిని అదే గ్రామానికి చెందిన పరమట వెంకటేశ్వర దొరబాబు ప్రేమ పేరుతో నమ్మించాడు. శారీరకంగా దగ్గరయ్యాడు. అదే సమయంలో దొరబాబుకు సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. దీంతో ప్రేమించిన యువతిని కదని, కట్నం కోసం వేరే అమ్మాయిని పెళ్లి చేసుకునేందుకు సిద్ధపడ్డాడు. దీంతో బాధిత యువతి 2019 జనవరి 17న అమలాపురం పట్టణ పోలీసు స్టేషన్‌లో దొరబాబు, అతడి కుటుంబీకులపై ఫిర్యాదు చేసింది. అప్పటి పట్టణ సీఐ జి.సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. దొరబాబును అప్పట్లో సీఆర్‌పీఎఫ్ నుంచి అనుమతి తీసుకుని అరెస్ట్ చేసి, కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించింది. ఈ కేసుకు సంబంధించి కోర్టులో మంగళవారం జరిగిన తుది విచారణలో దొరబాబు నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు. అడిషనల్ పీపీ మారిశెట్టి వెంకటేశ్వరరావు ప్రాసిక్యూషన్ తరఫున వాదించారు. కేసు దర్యాప్తును పకడ్బందీగా చేసిన అప్పటి పట్టణ సీఐలు సీహెచ్.శ్రీరామ కోటేశ్వరరావు, జి.సురేష్‌బాబు, కోర్టు కానిస్టేబుల్ జి.సురేష్, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ సుసరాపు శ్రీధర్ అభినందించారు.

సూక్ష్మ సేద్యంతో అధిక దిగుబడులు

- 3 వేల హెక్టార్లలో అమలు చేయడమే లక్ష్యం
- మైక్రో ఇరిగేషన్ పీడీ దుర్గేష్


బిందు సేద్యాన్ని పరిశీలిస్తున్న ఏపీఎంఐపీ పీడీ దుర్గేష్

నల్లజర్ల: సూక్ష్మ సేద్యంతో అధిక దిగుబడులు సాధించడమే కాకుండా విద్యుత్‌ను ఆదా చేసుకోవచ్చని జిల్లా మైక్రో ఇరిగేషన్ పీడీ దుర్గేష్ తెలిపారు. నల్లజర్ల మండలంలో మైక్రో ఇరిగేషన్ అమలు చేసిన ప్రాంతాలను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం నల్లజర్ల ఉద్యాన శాఖ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా పరిధి 19 మండలాల్లోని 3 వేల హెక్టార్లలో ఈ ఏడాది మైక్రో ఇరిగేషన్ అమలు చేయాల్సి ఉండగా, ఇంతవరకూ 2,218 హెక్టార్లలో పూర్తయినట్టు చెప్పారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా దరఖాస్తులను ప్రస్తుతం స్వీకరించడం లేదన్నారు. ఐదు ఎకరాల లోపు పొలం ఉన్న రైతులకు డ్రిప్ విధానంలో 90 శాతం, ఐదు ఎకరాలకు పైన ఉన్న వారికి 70 శాతం, పది ఎకరాలు దాటిన రైతులకు 50 శాతం సబ్సిడీగా అందిస్తున్నట్టు చెప్పారు. అన్ని రకాల ఉద్యాన పంటలకు బిందుసేద్యం వినియోగించుకోవచ్చన్నారు. కూరగాయలు, అరటి, పత్తి, వేరుశెనగ పంటలలో స్పింక్లర్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు.

70 శాతం నీటి ఆదా

దుర్గేష్ మాట్లాడుతూ బిందుసేద్యం ద్వారా 70 శాతం నీటిని ఆదా చేయవచ్చని, ఎక్కువ విస్తీర్ణంలో పంటల సాగు చేసుకోవచ్చన్నారు. అన్ని మొక్కలకు సమంగా నీరు సరఫరా కావడం వల్ల మొలక శాతం, పంట పెరుగుదల బాగుంటుందని తెలిపారు. కలుపు సమస్య తగ్గుతుందన్నారు. నీటి ద్వారా ఎరువులు పంపడం వల్ల పంట పెరుగుదలకు అనుగుణంగా పోషకాల సరఫరా జరుగుతుందన్నారు. ఏక కాలంలో పంటకోతకు వస్తుందని, 40 శాతం విద్యుత్ ఆదా, 40 శాతం కూలీల ఖర్చు తగ్గుతుందన్నారు. నాణ్యమైన ఉత్పత్తి రావడంతో పాటు ఎకరాకు 20 నుంచి 30 శాతం దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ ఏడాది ఇంతవరకూ రూ.20 కోట్లు సబ్సిడీగా అందించినట్టు తెలిపారు. ఆయన వెంట మండల ఉద్యానశాఖాధికారి బబిత, ఉద్యాన సహాయకులు ఉన్నారు.

సోమేశ్వరంలో పెట్రోల్ బంక్ సీజ్


సోమేశ్వరంలో పెట్రోల్ బంక్‌ను పరిశీలిస్తున్న అధికారులు

రాయవరం: సోమేశ్వరంలోని శ్రీ వీర వెంకట సత్య నారాయణ సామిల్ - ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ పెట్రోల్ బంక్‌ను విజిలెన్స్, లీగల్ మెట్రాలజీ, రెవెన్యూ, సివిల్ సప్లయిస్ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. నయారా ఎనర్జీ లిమిటెడ్ ఫ్రాంచైజీతో ఒప్పందాన్ని రద్దు చేసుకున్న తరువాత కూడా (నయరా గతంలో ఈసర్ పేరుతో) డీలర్ స్టాక్‌ను విక్రయిస్తున్నాడు. సదరు నయారా ఎనర్జీ లిమిటెడ్ ఫ్రాంచైజీ రద్దు విషయం జాయింట్ కలెక్టర్‌కు తెలియజేయలేదు. కాగా.. పెట్రోల్ బంక్‌లో ఎయిర్ మెషీన్ పనిచేయడం లేదు. అగ్నిమాపక పరికరాలను రీఫిల్ చేయలేదు. సివిల్ సప్లయిస్ అధికారులు బంక్ నుంచి రెండు నమూనాలు సేకరించారు. నయారా ఎనర్జీ లిమిటెడ్ ఫ్రాంచైజీతో ఒప్పందాన్ని రద్దు చేసుకున్న తరువాత కూడా డీలర్ స్టాక్‌ను విక్రయిస్తున్న కారణంగా, స్టాక్ రిజిస్టర్ నిర్వహించకపోవడంతో రాయవరం సివిల్ సప్లయిస్ అధికారులు సుమారు రూ.5,07,715 విలువైన 3,158 లీటర్ల పెట్రోలు, 1,686 లీటర్ల డీజిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. బంక్ యాజమాన్యంపై 6 ఏ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా రీజినల్ విజిలెన్స్ ఎస్పీ కేఎస్ఎస్‌వీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పెట్రోల్ బంకుల యాజమాన్యాలు నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలో విజిలెన్స్ అధికారులు ముత్యాలు నాయుడు, నాగ వెంకటరాజు, విజయకుమార్, సీఎస్‌డీటీ అలీషా పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

రాజానగరం: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మండలంలోని నరేంద్రపురంలో మంగళవారం ఈ ఘటన జరిగింది. గ్రామానికి చెందిన మద్దూరి శ్రీను (45) పంటకోత మెషీన్‌ను వాయిదాలపై కొనుగోలు చేశాడు. అయితే ఆ వాయిదాలను సకాలంలో చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. ఈ నేపథ్యంలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మనోహర్ తెలిపారు.

వాడపల్లి వెంకన్న కల్యాణోత్సవాలపై సమీక్ష


కల్యాణోత్సవాలపై సమీక్ష నిర్వహిస్తున్న ఆలయ ప్రముఖులు

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన ఆత్రేయపురం మండలం వాడపల్లిలోని వేంకటేశ్వరస్వామివారి కల్యాణోత్సవాలు వచ్చే నెల 18 నుంచి వారం రోజులు పాటు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఉత్సవాల ఏర్పాట్లపై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈఓ భూపతిరాజు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆర్డీఓ జీవీవీ సత్యనారాయణ, తహశీల్దార్ టి.వెంకట రామయ్య హాజరయ్యారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించాలన్నారు. ఉభయ గోదావరి జిల్లాల నుంచి లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా హంస వాహనోత్సవం


హంస వాహనంపై వేంకటేశ్వరస్వామి

యానాం: స్థానిక శ్రీభూసమేత వేంకటేశ్వరస్వామివారి కల్యాణ మహోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి హంస వాహనోత్సవం వైభవంగా జరిగింది. శెట్టిబలిజ సంఘం ఉత్సవదారులుగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో గుత్తుల జయరామారావు, పెద్దింటి రఘురామ వినోదాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

నరసన్న కల్యాణోత్సవాలకు శ్రీకారం


పుట్టమన్ను సేకరణ సందర్భంగా పూజలు చేస్తున్న పండితులు, అర్చకులు

మధురపూడి: కోరుకొండలో కొలువైన శ్రీలక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దత్తత దేవస్థానమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. మొదటిరోజు స్థానిక దేవుని కోనేరు సమీపంలోని జమ్మిచెట్టు నుంచి పుట్టమన్ను సేకరించారు. అంకురార్పణ, ధ్వజారోహణ, గ్రామ బలిహరణ, సేవాకాలం జరిగింది. దేవస్థానం అనువంశిక ధర్మకర్త పరాశర రంగరాజ బట్టర్, అన్నవరం దేవస్థానం సూపరింటెండెంట్ ఎ.సూర్యనారాయణ, పాణింగపల్లి పవన్ కుమార్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు. కాగా.. బుధవారం మధ్యాహ్నం 1.58 గంటలకు స్వామివారి రథోత్సవం ప్రారంభమవుతుంది. రాత్రి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తారు.

గంజాయి పట్టివేత

రాజమహేంద్రవరం రూరల్: ఏపీహెచ్‌బీ కాలనీ ఏడెకరాల లేఅవుట్‌లో మంగళవారం అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు మహిళలను బొమ్మూరు ఎస్సై బి.శ్రీను, మహిళా సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. వారి నుంచి 5.150 కిలోల గంజాయితో పాటు, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. వారిని బాబానగర్‌కు చెందిన కొండేటి కనక మహాలక్ష్మి, సుబ్బారావు నగర్‌కు చెందిన టేకి భవానిగా గుర్తించారు. నర్సీపట్నం నుంచి గంజాయి తీసుకువచ్చి విక్రయిస్తున్నట్టు విచారణలో తేలింది. గంజాయి విలువ రూ.25,750 ఉంటుందని ఎస్సై బి.శ్రీను తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేశారు.

గంజాయి, రెండు బైక్‌ల స్వాధీనం

అయినవిల్లి: మండలంలోని ముక్తేశ్వరం-తొత్తరమూడి వద్ద మంగళవారం గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై బి.రాజేష్ కుమార్ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. అయినవిల్లి మండలం శానపల్లిలంక గ్రామానికి చెందిన పెయ్యల భరద్వాజ్, కాకినాడ ఇంద్రపాలెంకు చెందిన దవల స్వరూప్, గుంటూరు కృష్ణరాజు అనే ముగ్గురు మండలంలోని ముక్తేశ్వరం, తొత్తరమూడి తొగరపాయ వంతెన వద్ద అయిదున్నర కేజీలు గంజాయిని విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా తన సిబ్బందితో అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. గంజాయి, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

క్లుప్తంగా

స్వల్పంగా తగ్గుతున్న నీటి నిల్వలు



ఏలేరు జలాశయంలో ప్రస్తుత నీటి నిల్వ

ఏలేశ్వరం: వేసవి ఎండలు ప్రారంభం కావడంతో ఏలేరు జలాశయంలో నీటినిల్వలు స్వల్పంగా తగ్గుతున్నాయి. ఎగువ ప్రాంతం నుంచి నీటి సరఫరా అంతంతమాత్రంగా ఉండడంతో నీటి నిల్వలు తగ్గుముఖం పట్టాయి. దిగువ ఆయకట్టుకు సాగునీటి అవసరాలు పెరగడంతో అధికారులు నీటి విడుదలను పెంచారు. దీంతో మంగళవారం నాటికి ప్రాజెక్టు సామర్థ్యం మేరకు 86.56 మీటర్లకు 72.22 మీటర్లు, 24.11 టీఎంసీలకు 5.92 టీఎంసీల నీటి నిల్వలు నమోదయ్యాయి. వేసవిని దృష్టిలో పెట్టుకుని అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. ఆయకట్టుకు 900, విశాఖకు 150, పంపాకు 40 క్యూసెక్కులు చొప్పున వదిలారు. తిమ్మరాజు చెరువుకు నీటి సరాఫరా నిలిపివేశారు.

వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యం



వీరవరంలో తోట నరసింహాన్ని కలిసి మద్దతు తెలుపుతున్న ఇర్రిపాక వాసులు

కిర్లంపూడి: ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని ఇర్రిపాక సర్పంచ్ తిర్రి దేవి అన్నారు. ఆమె ఆధ్వర్యంలో మంగళవారం జగ్గంపేట మండలం ఇర్రిపాక నుంచి సుమారు వంద మంది కార్యకర్తలు బైక్ ర్యాలీగా కిర్లంపూడి మండలం వీరవరంలోని వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ అభ్యర్థి తోట నరసింహం, తోట రాంజీకి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహం మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బుర్రి చక్రబాబు, తిర్రి వీరబాబు, ఎంపీటీసీ కె.నాగలక్ష్మి, కంటే శివ, అముదాల శ్రీను, సంకుమల చంటి తదితరులు ఉన్నారు.

ఘనంగా శ్రీవారి పుష్కరిణి వార్షిక పూజలు



ఎస్.అన్నవరంలో శ్రీవారి పుష్కరిణి వార్షిక పూజలు చేస్తున్న అర్చకులు

తుని రూరల్: ఎస్.అన్నవరంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీవారి పుష్కరిణి తొలి వార్షిక పూజలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం పాత సంచుల వర్తక సంఘం ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. పుష్కరిణి (కోనేరు)లో దేవతామూర్తులకు అభిషేకాలు చేశారు. మహాలక్ష్మి అమ్మవారికి పంచహారతుల సేవ విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

కేంద్ర పోలీసు బలగాల కవాతు



పారుపాకలో కవాతు నిర్వహిస్తున్న బలగాలు

రౌతులపూడి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పారుపాక, రౌతులపూడి గ్రామాల్లో మంగళవారం కేంద్ర పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. రౌతులపూడి, అన్నవరం ఎస్సైలు వెంకటేశ్వరరావు, కిశోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కవాతులో భాగంగా గ్రామాల్లో పర్యటించి, ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛగా, ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా వేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండి, తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడకుండా, పోలీసులకు సహకరించాలన్నారు. చట్టాన్ని అతిక్రమించి, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు, సంఘ విద్రోహానికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేడు వేంకటేశ్వరుని కల్యాణం


కొత్తపల్లి: కొండెవరంలో ఉన్న పద్మావతీ సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలు బుధవారం నుంచి నిర్వహిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రత్యేక పూజలు, గ్రామోత్సవం, ధ్వజారోహణ, రాత్రి స్వామివారి కల్యాణం ఉంటుందన్నారు. కల్యాణ మహోత్సవాల సందర్భంగా బాలబాలికలకు ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలు 21 నుంచి 24వ తేదీ వరకూ జరుగుతాయి.

పొలాలకు దొంగల తెగులు

- చెలరేగిపోతున్న చోరగాళ్లు
- పొలాల్లోని విద్యుత్ మోటార్ల కేబుళ్ల తస్కరణ
- నాలుగు నెలలుగా ఆగని చోరీలు
- లబోదిబోమంటున్న రైతన్నలు



మోటార్ వద్ద కట్ చేసిన విద్యుత్ కేబుల్



రౌతుపాలెంలో మోటార్ కేబుల్‌ను కట్ చేసినట్టు చూపుతున్న రైతు



నీరందక ఎండిపోతున్న వరి పంట

ప్రత్తిపాడు రూరల్: దొంగల కన్ను రైతన్నలపై పడింది. ఆరుగాలం శ్రమించి.. వ్యవసాయం చేస్తున్న అన్నదాతల నెత్తిన తాటిపండు పడ్డట్టు.. పంటలకు నీరిందించేందుకు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటార్ల కేబుళ్లను రాత్రికి రాత్రే దొంగలు అపహరిస్తున్నారు. నాలుగు నెలలుగా ఇదే తంతు సాగుతుండడంతో.. రైతులు లబోదిబోమంటున్నారు. దొంగలను పట్టుకుని.. ఈ చోరీలను అరికట్టాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

ప్రత్తిపాడు మండలంలో రౌతుపాలెం పరిసర గ్రామాల్లో రైతులే లక్ష్యంగా దొంగలు చెలరేగిపోతున్నారు. చీకటి పడితే చాలు.. పొలాల్లోకి చొరబడి విద్యుత్ మోటార్ల (సాగునీటి బోర్లు) కేబుల్ వైర్లను దొంగిలిస్తున్నారు. బోర్ల స్టార్టర్ల నుంచి మోటార్ వరకూ ఉండే విద్యుత్ కేబుళ్లను కట్ చేసి ఎత్తుకుపోతున్నారు. దొంగిలించిన కేబుళ్లను కాల్చి, వాటి లోపల ఉండే కాపర్(రాగి)ని విక్రయించి, సొమ్ము చేసుకుంటున్నారు.

నాలుగు నెలలుగా చోరీలు

గత నాలుగు నెలలుగా ప్రత్తిపాడు మండలంలోని రౌతుపాలెం, ఉత్తరకంచి, పెద్దిపాలెం, వేములపాలెం, ఆర్లదార, ఇటీవల ధర్మవరం, ప్రత్తిపాడు గ్రామాల్లో సైతం ఈ తరహా చోరీలు జరిగినట్టు రైతులు తెలిపారు. గత శుక్రవారం ఒక్క రోజులోనే రౌతుపాలెం, వేములపాలెం తదితర గ్రామాల్లో నేదుళ్ల రమణ, హరిదాసుల చక్రధరరావు, పెదిరెడ్డి రాజీవ్, వీరమళ్ల నూకరాజు, గుండం రమణ, దువ్వా సత్యనారాయణ, తుట్టా భూషణం, బుర్రే గోవింద్, ఇంటి బాబురావు తదితర రైతులకు చెందిన 20 బోర్ల కేబుళ్లను దొంగిలించారు. గతంలో రెండు సార్లు ఈ ప్రాంతంలో చోరీలు జరిగినట్టు రైతులు వివరించారు. ఒక్కసారి కేబుళ్లు దొంగిలిస్తే, అప్పు సాప్పు చేసి కేబుళ్లు కొని, తిరిగి ఏర్పాటు చేసుకుంటున్నారు. తర్వాత కొద్దిరోజులకే మళ్లీ కేబుళ్లను దొంగలు ఎత్తుకెళ్తున్నారని రైతులు ఘొల్లుమంటున్నారు. ఇప్పటివరకూ మండలంలోని వివిధ గ్రామాల్లో 40కి పైగా బోర్లకు చెందిన విద్యుత్ కేబుళ్లు చోరీకి గురైనట్టు రైతులు చెబుతున్నారు.

బోర్లు పనిచేయక ఎండుతున్న పంటలు

మోటార్ల విద్యుత్ కేబుళ్లు చోరీకి గురి కావడంతో, తిరిగి వాటిని ఏర్పాటు చేసుకునేందుకు రైతులకు కొంత సమయం పడుతోంది. ఈ క్రమంలో బోర్లు పనిచేయక, పొలాలకు నీరందని పరిస్థితి ఏర్పడుతోంది. ఫలితంగా పంటలు నెరలు ఇచ్చి, ఎండిపోతున్నాయని రైతులు లబోదిబోమంటున్నారు. ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో సకాలంలో నీరందక, పొట్ట దశకు చేరుకున్న వరి పంట, కూరగాయల పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

దొంగలను పట్టుకోవాలి

రౌతుపాలెం, పరిసర గ్రామాల్లో తరచూ మోటార్ బోర్ల కేబుళ్ల దొంగతనానికి పాల్పడుతున్న దొంగలను పట్టుకుని, చోరీలను నివారించాలని స్థానిక రైతులు పోలీసులను కోరుతున్నారు. ఈ మేరకు స్థానిక రైతులు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. దీనిపై ఎస్సై పి.పవన్‌కుమార్‌ను వివరణ అడగ్గా, దీనిపై దర్యాప్తు జరిపి, నిందితులను పట్టుకుంటామని తెలిపారు.

తరచూ విద్యుత్ కేబుళ్ల చోరీ



రౌతుపాలెం, పరిసర గ్రామాల్లో నాలుగు నెలలుగా విద్యుత్ కేబుళ్లు చోరీకి గురవుతున్నాయి. గత శుక్రవారం ఒక్కరోజే ఏకంగా 20 బోర్లకు చెందిన కేబుళ్లు చోరీ అయ్యాయి. గతంలో ఇదే తరహాలో రెండు సార్లు కేబుళ్ల దొంగతనం జరిగింది. రాత్రివేళల్లో రైతులు పొలాల్లో లేని సమయంలో, దొంగలు కేబుళ్లను కట్ చేసి, ఎత్తుకు పోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని, దొంగలను పట్టుకుని చోరీలను నివారించాలి.

– నేదుళ్ల రమణ, రైతు, రౌతుపాలెం

పంటలకు తీవ్ర నష్టం



బోర్ల కేబుళ్లు తరచూ చోరీకి గురికావడంతో పంటలకు నీరు సకాలంలో అందడం లేదు. ఫలితంగా పొలాలు ఎండిపోయి, నెరలు ఇస్తున్నాయి. ఒక్కో కేబుల్ తిరిగి ఏర్పాటు చేసుకోవడానికి రూ.2 వేల నుంచి రూ.3 వేలు ఖర్చవుతోంది. ఇప్పటికే అప్పులు చేసి వ్యవసాయానికి పెట్టుబడులు పెడుతున్నాం. తరచూ కేబుళ్లకు అదనంగా ఖర్చు చేయాల్సి రావడంతో, పెట్టుబడి కూడా చేతికందని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు ఈ చోరీలను అరికట్టాలి.

– వీరమళ్ల నూకరాజు, రైతు, రౌతుపాలెం

వైఎస్సార్ సీపీకి తిరుగులేని ఆదరణ



పార్టీలో చేరిన వారికి వైఎస్సార్ సీపీ కండువాలు వేస్తున్న ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్

- కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్
- భారీఎత్తున వైఎస్సార్ సీపీలోకి చేరిక

ప్రత్తిపాడు రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వైఎస్సార్ సీపీకి ప్రజల్లో తిరుగులేని ఆదరణ ఉందని పార్టీ కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ అన్నారు. పోతులూరులో సర్పంచ్ బొండి రాంబాబు, ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు, శెట్టి సత్తిబాబు ఆధ్వర్యంలో 150 కుటుంబాలకు చెందిన వారు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరారు. వారికి సునీల్‌తో పాటు, ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు, ఎమ్మెల్సీ అనంతబాబు వైఎస్సార్ సీపీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ మాజీ మండల కన్వీనర్ బెహరా దొరబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో చలమలశెట్టి సునీల్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో రూ.40 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చి, జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామన్నారు. కాకినాడ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి, ఏడాదికి ఆరు వేల ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. ప్రతి గ్రామానికి రూ.కోటి వ్యక్తిగత నిధులతో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఊరిలో గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, విలేజ్ క్లినిక్, పాలకేంద్రాలకు నూతన భవనాలు నిర్మించి, అభివృద్ధికి సరికొత్త నిర్వచనం చెప్పిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావుకు ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్ కోరారు. కార్యక్రమంలో పార్టీ యువనేత వరుపుల సూరిబాబు, ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, జెడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి, పార్టీ మండల కన్వీనర్ రామిశెట్టి బులిరామకృష్ణ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి గొల్లపల్లి దొరబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, కర్రి మురళి, సొసైటీ చైర్మన్లు జువ్వల బాబులు, కొప్పన గంగారావు, సర్పంచులు గొనగాల అప్పలరాజు, నడిగట్ల శ్రీమూర్తులు, ఎంపీటీసీలు అమరాది కాశీ, పిల్లా చిన్నా, మేడసాని సింహాద్రి, సీండ్రపు భాస్కరరావు, చింతల రాజు, పినిశెట్టి ప్రకాష్, గుడాల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే సీఎం జగన్ లక్ష్యం

వైఎస్సార్ సీపీ అభ్యర్థి వరుపుల సుబ్బారావు



వరుపుల సుబ్బారావుతో కలిసి బుక్‌లెట్లను చూపుతున్న ఎంపీ అభ్యర్థి సునీల్ తదితరులు

శంఖవరం: పేదలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి వరుపుల సుబ్బారావు అన్నారు. మంగళవారం వజ్రకూటం గ్రామంలో కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, ఎంపీపీ పర్వత రాజుబాబు, స్థానిక నేతలతో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందన్నారు. పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలతో ప్రజలకు మభ్యపెడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నరాల శ్రీను, సర్పంచ్ సకురు గుర్రాజు, పార్టీ నాయకులు సకురు విష్ణు, గింజాల కొండబాబు, కొండపల్లి అప్పారావు, వెలుగుల రాంబాబు, దూడల శివ తదితరులు పాల్గొన్నారు.

జనం మెచ్చిన నేత జగన్

వైఎస్సార్ సీపీ జగ్గంపేట అభ్యర్థి తోట నరసింహం సతీమణి వాణి



తామరాడలో మహిళలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న తోట వాణి, శ్రీనిధి

కిర్లంపూడి: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలు మెచ్చిన నాయకుడని వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ అభ్యర్థి తోట నరసింహం సతీమణి తోట వాణి అన్నారు. తామరాడ సర్పంచ్ తోట అయ్యన్న ఆధ్వర్యంలో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక పార్టీ నాయకులతో కలిసి తోట వాణి, ఆమె కోడలు తోట శ్రీనిధి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రజలు జగన్‌కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు పెద్దిరెడ్డి లక్ష్మణ్, పెద్దిరెడ్డి రాంబాబు, పెద్దిరెడ్డి రాము, కాబోలు సాయి, గంధం సాల్మన్ రాజు, బేరి బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సహకరించండి

ఈఆర్‌ఓ రామలక్ష్మి



వివిధ పార్టీల ప్రతినిధులకు, అధికారులకు సూచనలిస్తున్న ఈఆర్‌ఓ రామలక్ష్మి

తుని రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సహకరించాలని, సమన్వయంతో పని చేయాలని తుని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ కేవీ రామలక్ష్మి అన్నారు. మంగళవారం తుని తహసీల్దార్ కార్యాలయంలో అన్ని పార్టీల నాయకులు, పోలీసులు, ఎన్నికల విధులు నిర్వహించనున్న అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఎన్నికల నియమావళిని, విధుల్లో సమానత్వాన్ని అధికారులు పాటించాలన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులంతా పారదర్శకత పాటించాలన్నారు. ఓటర్లను ఆకర్షించేందుకు ఎటువంటి నగదు, వస్తు బహుమతులు, తాయిలాలు ఇవ్వరాదని, అటువంటి చర్యలకు పాల్పడే వ్యక్తులు, పార్టీలపై కఠిన చర్యలు తీసుకుంటామని పార్టీల ప్రతినిధులకు హెచ్చరించారు. నిర్దేశించిన సమయాల్లోనే అభ్యర్థులు, అభ్యర్థుల తరఫున నాయకులు, కార్యకర్తలు ప్రచారాలు నిర్వహించాలన్నారు. ఎన్నికల ఖర్చులు విధిగా నమోదు చేయాలని, సంబంధిత బిల్లులు జతపర్చాలన్నారు. ప్రచారానికి, సోషల్ మీడియాలో ప్రచారానికి ముందుగానే అనుమతి తీసుకోవాలన్నారు. మైక్‌సెట్లకు పోలీసుల నుంచి అనుమతి పొందాలన్నారు. వ్యక్తిగత దూషణలు, దాడులు చేయరాదన్నారు. పోలింగ్ స్టేషన్‌కు 200 మీటర్ల పరిధిలో ప్రచారం నిషేధమన్నారు. వైఎస్సార్ సీపీ, టీడీపీ, బీజేపీ, కాంగ్రెస్–ఐ పార్టీల ప్రతినిధులు రవిచంద్ర, పామర్తి మహేష్, ఆకెళ్ల శాస్త్రి, గేలం శ్రీనివాసరావు, ఏఈఆర్‌ఓలు భరత్‌రెడ్డి, విజయ్‌రాజు, బాలకృష్ణారెడ్డి, వెంకట్రావు, ఎలక్షన్ డీటీ ప్రదీప్‌కుమార్, తుని పట్టణ, రూరల్ సీఐలు రామకృష్ణ, మూర్తి, తుని రూరల్, కోటనందూరు, తొండంగి, తుని పట్టణ ఎస్సైలు పాల్గొన్నారు.

నియమావళిని అతిక్రమిస్తే చర్యలు

తుని: ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తుని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి హెచ్చరించారు. మంగళవారం తుని తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అనుమతులు లేకుండా ఎన్నికల ప్రచారం, వాహనాలను వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీలు అనుమతులు తీసుకుని సహకరించాలని ఆమె కోరారు. ఎన్నికల్లో నల్లధనాన్ని నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు.

హిందీ పరీక్షకు 42 మంది డుమ్మా

సామర్లకోట: పదో తరగతి పరీక్షల్లో భాగంగా హిందీ పరీక్షకు 42 మంది డుమ్మా కొట్టినట్టు మండల విద్యాశాఖాధికారి వై.శివరామకృష్ణయ్య తెలిపారు. మండల పరిధిలోని 9 పరీక్షా కేంద్రాలలోను 1583 మంది రెగ్యులర్ విద్యార్థులు, 57 మంది ప్రైవేటు విద్యార్థులు హిందీ పరీక్ష రాయాల్సి ఉంది. రెగ్యులర్ 11 మంది, ప్రైవేటు విద్యార్థులు 31 మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ హైస్కూల్‌లో నలుగురు, జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో ఒకరు, అయోధ్యరామపురం మున్సిపల్ హైస్కూల్‌లో ఆరుగురు, ప్రతిభా విద్యానికేతన్‌లో ఆరుగురు, వేట్లపాలెం–ఎలో 12 మంది, వేట్లపాలెం–బిలో 9 మంది, వీకే రాయపురంలో ఇద్దరు, ఉండూరులో ఇద్దరు పరీక్షలకు డుమ్మా కొట్టారని వివరించారు.

ఎన్నికల కోడ్‌ను పాటించాల్సిందే...

రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌ఓ శ్రీనివాసరావు

ప్రత్తిపాడు రూరల్: ఎన్నికల ప్రవర్తన నియమావళికి రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎ.శ్రీనివాసరావు కోరారు. ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం రాత్రి రాజకీయ పార్టీల నాయకులు, అధికారులతో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆర్‌ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో ప్రచార కార్యక్రమాలు, బహిరంగ సభలు నిర్వహించినప్పుడు ఆర్‌ఓ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, వాహనాలను ప్రచారాలకు వాడరాదని చెప్పారు. బహిరంగ సభలను నిర్వహించే ముందు ఆర్‌ఓతో అనుమతి, నిర్వహణకు అయ్యే ఖర్చు వివరాలను తెలియపరచాలన్నారు. ప్రచార సమయాల్లో ఓటర్లకు నగదు, వస్తు రూపంలో ఎలాంటి బహుమానాలు అందించరాదన్నారు. వీలైనంత వరకూ ఒకరు రూ.50 వేలకు మించి నగదుతో ప్రచారాల్లో పాల్గొనరాదని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో ఉన్న పోస్టర్లు కూడా తొలగించామన్నారు. ఎన్నికల ప్రచార ఖర్చులకు సంబంధించి తమ ప్రత్యేక బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో పెద్దాపురం డీఎస్పీ లతాకుమారి, సీఐ శేఖర్‌బాబు, ప్రత్తిపాడు, రౌతులపూడి, ఏలేశ్వరం తహసీల్దార్లు ఎస్ నరసింహారావు, విద్యాపతి, వై రంగారావు, ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ కె.శివప్రసాద్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువనేత వరుపుల సూరిబాబు, తోటకూర వీరబాబు, టీడీపీ నేత కొండపల్లి శ్రీనివాస్, బీజేపీ నేత శింగిలిదేవి సత్తిరాజు, కాంగ్రెస్ నేత దరణాలకోట శ్రీను, బీసీవైపీ నేత దేవర రమణ తదితరులు పాల్గొన్నారు.

నేడు జగన్నాథ స్వామి కల్యాణం



సత్యనారాయణ స్వామివారు



మూలపేటలో బలభద్ర సుభద్ర సమేత జగన్నాథస్వామి

కొత్తపల్లి: మూలపేటలో ఉన్న జగన్నాథస్వామి, సత్యనారాయణస్వామి వార్ల దివ్య కల్యాణ మహోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమవుతున్నట్టు ఆలయ అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం అంకురార్పణ, ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ఠాపన, సాయంత్రం గరుడ, గజ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం, ఎదురు సన్నాహం, స్వామివారి దివ్య కల్యాణం, గురువారం స్వామి వారికి ప్రత్యేక పూజలు, బుర్రకథ, శుక్రవారం సదస్యం, కోలాటం, ప్రత్యేక పూజలు, 24న స్వామివారి రథోత్సవం, 25న చక్రస్నానం, గ్రామోత్సవం, 26న శ్రీపుష్పయాగంతో కల్యాణ మహోత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగులు, విద్యుద్దీపాలతో అలంకరిస్తున్నారు. స్వామివారికి పూలమాల వేసి, మొక్కుకుంటే.. వివాహం కాని వారికి వెంటనే పెళ్లవుతుందని, సంతానం లేనివారికి పిల్లలు పుడతారని భక్తుల అపార నమ్మకం. అందుకే పెళ్లికాని వారు ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపిస్తుంటారు. పిల్లలు పుట్టని వారు స్వామివారికి మొక్కుకుని, సంతానం కలిగాక తులాభారం సమర్పిస్తారు.

ముద్రగడ సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరిక



కొలిశెట్టి పరమేశ్వరరావుకు వైఎస్సార్ సీపీ కండువా వేసి, ఆహ్వానిస్తున్న ముద్రగడ

కిర్లంపూడి: మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత, వైఎస్సార్ సీపీ నేత ముద్రగడ పద్మనాభం ఆధ్వర్యంలో పలువురు ఆ పార్టీలోకి చేరారు. తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం రావులపాడులోని టీడీపీకి చెందిన కొలిశెట్టి పరమేశ్వరావు (కార్పొరేట్ బ్యాంక్ మాజీ డైరెక్టర్) మంగళవారం కిర్లంపూడిలోని ముద్రగడ స్వగృహానికి వచ్చి, ఆయన సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరారు. ముద్రగడ పద్మనాభం ఆయనకు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర కాపు జేఏసీ మెంబర్ తోట రామకృష్ణ, చిగురుపల్లి వెంకట్రావు, ఇంటి వీర్రాజు, చీలి ప్రసాద్, నామ ప్రకాశం, వనిమిరెడ్డి శ్రీను, విత్తం నాని ఉన్నారు. అలాగే పిఠాపురం నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత, మున్సిపల్ చైర్మన్ గండేపల్లి బాబీతో పాటు, పలువురు ముద్రగడను మర్యాదపూర్వకంగా కలిశారు.

మళ్లీ జగనన్న ప్రభుత్వమే..

వెదురుపాక ఎన్నికల ప్రచారంలో తోట రాంజీ



వెదురుపాకలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న తోట రాంజీ

గోకవరం: సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టించి, తిరిగి జగనన్న ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని పార్టీ జగ్గంపేట అభ్యర్థి తోట నరసింహం కుమారుడు తోట రాంజీ అన్నారు. మండలంలోని వెదురుపాక గ్రామంలో మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి, ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, తన తండ్రి తోట నరసింహాన్ని ఎమ్మెల్యేగా, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. అంతకుముందు గోకవరం దేవీచౌక్ ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు సుంకర వీరబాబు, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, మండల కన్వీనర్ పాటి రాంబాబు, జోనల్ ఇన్‌ఛార్జి గుల్లా ఏడుకొండలు, వరసాల ప్రసాద్, సమ్మెటి నాని, కొల్లాటి రామకృష్ణ, ఆకుల సుబ్రహ్మణ్యం, విష్ణు, బద్దిరెడ్డి రాంబాబు(రెడ్డి), రౌతు జోగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఇళ్ల నిర్మాణాల పరిశీలన



ఇళ్లను పరిశీలించిన హౌసింగ్ డీఈ, ఏఈలు

సామర్లకోట: ప్రత్తిపాడు రోడ్డులోని ప్రభుత్వ లే అవుట్‌లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను మంగళవారం గృహ నిర్మాణ శాఖ అధికారులు పరిశీలించారు. లబ్ధిదారులు షేర్ వాల్ టెక్నాలజీలో ఇళ్ల నిర్మాణానికి ముందుకు రావడంతో వాటి నాణ్యతను పరిశీలించారు. లబ్ధిదారులు రూ.35 వేలు చెల్లిస్తే, ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సాయం రూ.1.8 లక్షలతో ఇల్లు నిర్మించడానికి కాంట్రాక్టర్ ముందుకు వచ్చి ఇళ్లు నిర్మిస్తున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా కాంట్రాక్టర్ సాంకేతిక కారణంతో పనులు మధ్యలో నిలిపివేశారు. ఈ మేరకు మంగళవారం నుంచి కాంట్రాక్టరు పనులు ప్రారంభించగా, ఆ పనులను రాజకీయ నాయకులు పర్యవేక్షించే అవకాశం లేకపోవడంతో హౌసింగ్ అధికారులు పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ చాంబర్‌లో హౌసింగ్ డీఈ వై.శ్రీనివాసు హౌసింగ్ అధికారులు, మెప్మా సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. రూ.35 వేలు చెల్లించిన ఇళ్ల స్థలాల లబ్ధిదారుల వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈలు శ్రీనివాసు, సురేష్‌కుమార్, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో భద్రతపై సదస్సు

బాలాజీచెరువు: జేఎన్‌టీయూకే ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఆన్‌లైన్ డిస్టెన్స్ లెర్నింగ్ డైరెక్టరేట్, పెట్రోలియం ఇంజినీర్ ఆధ్వర్యంలో వర్క్‌షాపు నిర్వహించారు. ప్రాసెస్ సేఫ్టీ ఎలిమెంట్స్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్ ఇన్ ఆయిల్ గ్యాస్ ఇండస్ట్రీస్ అంశంపై వర్క్‌షాపు నిర్వహించగా, ఆరిక్స్ జిటిల్ సంస్థ ప్రతినిధి రేఖపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పరిశ్రమలకు అవసరమైన భద్రతాంశాలను వివరించారు. పరిశ్రమలో భద్రత, పాటించే విధానం, బిహేవియర్ సేఫ్టీ, ప్రాసెస్ కంట్రోల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అంశాలపై అవగాహన కల్పించారు.